# సేవ చేసేందుకు చేయూతనివ్వండి..

- సేవ చేసేందుకు చేయూతనివ్వండి..
- పార్లమెంట్‌లో సామాన్యుల గొంతుకనవుతా..
- అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండి
- ఖమ్మం స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి నిలుస్తా..
- ప్రతి ఒక్కరికీ ఉచిత విద్య, వైద్యం అందించాలన్న సంకల్పంతో ముందుకు..
- పదేండ్లుగా ప్రజల కష్టాలను ఒక న్యాయవాదిగా కండ్లారా చూశా..
- కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది , ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి కటుకోజ్వల నాగేశ్వరరావు



**కొత్తగూడెం, ఫిబ్రవరి15 :**

ప్రజలకు సేవ చేసేందుకు చేయూతనివ్వాలని, ఓటు వేసి ప్రజల పక్షాన నిలిచేందుకు అండగా నిలవాలని, సువిశాల భారతదేశంలో విద్య, వైద్యం సవ్యంగా అందడం లేదని, సామాన్యుడు వీటిని కొనుక్కోవాల్సిన దుస్థితి దాపురించి ఆర్థిక భారంతో నలిగిపోతున్నాడని ఒక్క అవకాశం ఇస్తే ప్రజలకు వీటిని ఉచితంగా అందించడమే కాకుండా ప్రభుత్వానికి విన్నవిస్తానని, అవసరం అయితే న్యాయస్థానాల ద్వారా ఒక న్యాయవాదిగా వీటిని ఉచితంగా అందించేందుకు శక్తిమేరకు శ్రమిస్తానని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి కటుకోజ్వల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంపీ ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ ఇస్తే రైతులకు మద్దతు ధర, మెరిట్ ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాల నియామకం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడం, మూతబడ్డ పరిశ్రమలు పునరుద్దరణ, మేక్ ఇన్ ఇండియాలో భాగంగా ప్రతి మండలంలో ఒక పరిశ్రమ ఏర్పాటు చేసేలా చూడడం, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో పాటు కొత్తగూడెంలో ఎయిర్ పోర్టు వంటి వాటిని నెలకొల్పేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను న్యాయవాదిగా కండ్లారా చూశానని, ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించే వారికి అవకాశం ఇవ్వాలని, ప్రజాస్వామ్యంలో కల్పించిన ఓటు హక్కును అమ్ముకోకుండా దేశ భవిష్యత్తును నిర్ణయించేగా ఉండాలని, అందుకు సరైన వారికి ఓటు వేయాలని, ఉన్నత విద్యావంతుడిగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రముఖ న్యాయవాది, ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి కటుకోజ్వల నాగేశ్వరరావు కోరారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే బరిలో నిలిచి సొంత ఖర్చులతోనే ప్రజల మధ్యలోకి ప్రచారం నిమిత్తం వెళ్లానని, ప్రజల నుంచి కూడా మంచి ఆశీర్వాదం లభించిందని, వారందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, ఈ సారి 2024లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో స్వతం త్ర్య అభ్యర్థిగా బరిలో నిలవబోతున్నానని, ప్రజల సమస్యలను పార్లమెంట్‌లో వినిపించేందుకు చేయూ తనిచ్చి ఓటు వేయాలని, ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఉన్న7 నియోజకవర్గాలలో ప్రచారం చేయాల్సి ఉండగా, మధ్య తరగతి కుటుంబానికి చెందిన వాడిని కావడంతో అధిక ఆర్థిక భారం పడుతున్న దృష్ట్యా ప్రచారం నిమిత్తం చేయూతనివ్వాలని, ఆర్థిక చేయూతనివ్వదలచిన వారు ఫోన్ పే నెంబర్ **9396468694**కు సహాయం చేయాలని కోరారు.

# జిల్లాకే తలమానికం లక్ష్మీ స్పోర్ట్స్ జట్టు

- ఘనంగా ముగిసిన ఆర్జేయం రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు
- మరిన్ని విజయాలతో దూసుకుపోవాలి
- స్వేరోస్ జిల్లా అధ్యక్షులు తాళ్లూరి హరిబాబు




**కొత్తగూడెం, ఫిబ్రవరి29(కెరటం ప్రతినిధి)**

గత 15 రోజులుగా రామవరం సాధన క్రికెట్ స్టేడియంలో రాజేందర్ సేవా సంస్థ అధ్యక్షులు యెర్రా కామేష్ అధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి ప్రవీణ్ మెమోరియల్,ఆర్జేయం కప్ సీజన్ 2 క్రికెట్ పోటీలు గురువారంతో ముగిశాయి.ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ పోటీల్లో రెల్లీ రాయల్స్ జట్టు – లక్ష్మీ స్పోర్ట్స్ జట్లు తలపడ్డాయి.టాస్ గెలిచిన లక్ష్మీ స్పోర్ట్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది.నిర్ణీత 12 ఓవర్లలో ఏడు వికెట్లను కోల్పోయి 79 పరుగులను చేసింది.అనంతరం 80 పరుగుల లక్ష్యాన్ని చేదించే క్రమంలో రెల్లీ రాయల్స్ జట్టు ఆదిలోనే తడబడి వెంట వెంటనే వికెట్లను కోల్పోయింది.రెల్లీ రాయల్స్ జట్టు కేవలం 10 ఓవర్లలో 52 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయి ఓటమిపాలైంది.విజేతలైన లక్ష్మీ స్పోర్ట్స్ జట్టు కెప్టెన్ చందు,జట్టు సభ్యులకు స్వేరోస్ జిల్లా అధ్యక్షులు తాళ్లూరి హరిబాబు కప్ ని అందజేశారు.ఈ సందర్భంగా స్వేరోస్ జిల్లా అధ్యక్షులు హరిబాబు మాట్లాడుతూ జిల్లా నలుమూ లల జరుగుతున్న క్రికెట్ పోటీల్లో లక్ష్మీ స్పోర్ట్స్ జట్టు పాల్గొంటూ విజయాలను తన ఖాతాలో వేసుకుంటుం దని అన్నారు. విజయం అసాధ్యం అనుకున్న అనేక సందర్భాలలో లక్ష్మీ స్పోర్ట్స్ జట్టులోని బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ వేస్తూ వికెట్లను పడగొడుతూ జట్టుకు విజయాన్ని అందిస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో లక్ష్మీ స్పోర్ట్స్ జట్టు జిల్లాకే తలమానికంగా నిలుస్తుంద నడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని స్పష్టం చేశారు.గత 15 రోజులుగా నిర్విరామంగా పోటీలు జరుగుతుండగా ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా తోడ్పాటు అందించిన అన్ని జట్లకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఏంపర్లుగా వికాస్,వినయ్ లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య క్రికెట్ పోటీల నిర్వాహకులు సాయి,శరత్,నున్న శివ,లింగేష్, లక్కీ, పండు, యెర్రా శ్రీనివాస్, సాధన నరేష్,భరత్ అగర్వాల్ ,టింకు తదితరులు పాల్గొన్నారు.







## శాంటా మారియా పాఠశాలకు అరుదైన గౌరవం

**హైదరాబాద్, ఫిబ్రవరి 2024:**

శాంటా మారియా ఇంటర్నేషనల్ పాఠశాలకు (హైదరాబాద్) అరుదైన గౌరవం లభించింది. ఇటీవల గోవాలో జరిగిన కార్యక్రమంలో కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ ప్రెస్, అసెస్‌మెంట్స్ స్కూల్స్ కాంక్లేవ్ సౌత్ ఆసియా 2024 అవార్డుతో శాంటా మారియా పాఠశాలను సత్కరించారు. ఈ అవార్డును ప్రిన్సిపాల్ రుచిరా ఘోష్, శాంటా మారియా ఇంటర్నేషనల్ స్కూల్ సీఈవో మహేందర్ రెడ్డి స్వీకరించారు. ఈ ఈవెంట్‌కు దక్షిణాసియాలోని వివిధ దేశాల నుంచి ఐదు వందల మంది హాజరయ్యారు. కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ ప్రెస్, అసెస్‌మెంట్స్ స్కూల్స్ కాన్క్లేవ్ ప్రపంచంలో ఉన్న విద్యావేత్తలు, అభ్యాసకులను ఒకచోట చేర్చింది. కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ ప్రెస్, అసెస్‌మెంట్ సీనియర్ నాయకులను కలవడం, సంఘంలో ఉత్తమ అభ్యాసాలను పంచుకోవడం దీని ప్రధాన లక్ష్యం. ఈ సందర్భంగా శాంటా మారియా డివిజన్ హెడ్ రినీ రాయ్ మాట్లాడుతూ శాంటా మారియా ఈ ఈవెంట్‌లో ప్రత్యేకంగా నిలిచిందన్నారు. విద్యార్థులకు సంపూర్ణమైన విద్యను అందించడంలో నిబద్ధతను ప్రదర్శిస్తుం-దన్నారు. శాంటా మారియా విద్యా నమూనాకు మంచి ఆదరణ లభించిం దన్నారు. పాఠశాల విధానాలకు అంతర్జాతీయ సమాజం నుంచి ప్రశంసలు దక్కాయ న్నారు. ఈ గుర్తింపు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల అంకిత భావం, కృషికి నిదర్శనమన్నారు. ఈ అవార్డును అందుకోవడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఇది ఎంతో ప్రేరణనిస్తుందన్నారు. శాంటా మారియా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల అకడమిక్ ఎక్సలెన్స్‌ను మాత్రమే కాకుండా, సమగ్ర అభివృద్ధిని కూడా ప్రోత్సహించే పర్యావరణాన్ని పెంపొందించే లక్ష్యంతో ఉన్నారన్నారు. సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, ప్రపంచ మనస్తత్వాన్ని కోరుకునే భవిష్యత్తు కోసం సిద్ధం చేస్తుందన్నారు.



## ఎల్వీ ప్రసాద్ వ్యవస్థాపకులకు

# ‘వరల్డ్ ఐకాన్ 21’ అవార్డు

**ఈ గుర్తింపునకు ఎంపికైన మొదటి, ఏకైక భారతీయుడు డాక్టర్ జీఎన్ రావు**

హైదరాబాద్, ఫిబ్రవరి 29, 2024:



ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాప కులు డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావుకు ‘వరల్డ్ ఐకాన్స్ 21’ అవార్డు వరించింది. ఆసియా పసిఫిక్ జర్నల్ ఆఫ్ ఆప్తాల్మాలజీ (ఏపీజేవో) ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన పది మంది నేత్ర వైద్య నిపుణులలో ఒకరిగా గుర్తిం చింది. ఇండోనేషి యాలోని బాలిలో జరిగిన 39వ ఆసియా పసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆప్తాల్మాలజీ (ఏపీఏవో) సమావేశంలో ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపకులు డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావు, ప్రపంచంలో 23 మంది అత్యంత ప్రభావవంతమైన నేత్ర వైద్య నిపుణులకు ‘వరల్డ్ ఐకాన్స్ 21’ అవార్డుతో సత్కరించారు. 21వ శతాబ్దంలో నేత్ర సంరక్షణలో ఆయన అసాధారణమైన కృషికి ఈ సమూహంలో టాప్ 10లో నిలిచారు. ఇది ఆసియా పసిఫిక్ జర్నల్ ఆఫ్ ఆప్తాల్మాలజీ (ఏపీజేవో) ప్రారంభ అవార్డు. ఈ గుర్తింపునకు ఎంపికైన మొదటి, ఏకైక భారతీ యుడు డాక్టర్ రావు. డాక్టర్ రావు ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ (ఐఏపీబీ)కి మాజీ చైర్‌గా ఉండేవారు. ఈ పాత్రలో ఆయన ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్వో)తో పాటు గ్లోబల్ విజన్ 2020 ది రైట్ టు సైట్‌కి నాయకత్వం వహించారు. అకాడమియా ఆప్తాల్మోలాజికా ఇంటర్నేషనల్స్ (ఏవోఐ) మాజీ అధ్యక్షులు. ఇది నేత్ర వైద్యంలో 80 మంది ప్రముఖ విద్యావేత్తల సమూహం. ‘ఆఫ్తాల్మాలజీ హాల్ ఆఫ్ ఫేమ్’ లోకి ప్రవేశించడంతో సహా కెరీర్‌లో ప్రపంచం నలుమూలల నుంచి అనేక గౌరవాలు అందుకున్నారు.